# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 21 సెప్టెంబరు, 2026 | పేజీలు : 06


## కొత్తగూడ ఇన్‌చార్జ్‌గా రేంజ్ ఆఫీసర్ ప్రసాద్‌రావు




**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రసాద్‌రావు ఇన్‌చార్జ్ బాధ్యతలు ఆదివారం స్వీకరించారు.ప్రస్తుతం గూడూరు రేంజ్ ఆఫీసర్‌గా కొనసాగుతున్న ప్రసాద్‌రావుకు కొత్తగూడ ఆదనపు బాధ్యతలు అప్పగించారు. ఇటీవల కల్ప వివాదం నేపథ్యంలో కొత్తగూడలో పనిచేసిన అటవీశాఖ అధికారులను సస్పెండ్ కావడంతో గూడూరు రేంజ్ ఆఫీసర్ ప్రసాద్‌రావుకు ఇన్‌చార్జ్ కొత్తగూడ రేంజ్ ఆఫీసర్‌గా నియమించారు.

# గణపయ్య ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలి

### ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలి: ఎమ్మెల్యే గండ్ర

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ఆ గణనాథుని చల్లని దీవెనలు ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకాంక్షించారు. భూపాలపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 16వ వార్డులోని రాంనగర్‌లో బాల వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆ గణనాథుని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ప్రజలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నారు. నవరాత్రులు వినాయకుని అత్యంత భక్తిశ్రద్ధలతో కొలిచి, చివరి రోజు ఎలాంటి అవంతరాలు కలగకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో బాల వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

**వెయ్యి దీపాల వెలుగుల్లో గణనాథునికి నీరాజనం**

భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని తొమ్మిదవ వార్డు శ్రీ వినాయక కాలనీలో ప్రతిష్ఠించిన గణనాథుడిని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణపతి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. కాలనీ చిన్నారులు, కాలనీ కుటుంబాలన్నీ ఒకే చోట కలిసి గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, కార్యదర్శి పైతరి మహేష్, గౌరవ అధ్యక్షుడు సమాల లక్ష్మారెడ్డి, క్యాషియర్ పసునూటి సుమన్, రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రావుల కనకయ్య, విగ్రహ దాత పవన్ కుమార్, భాస్కర్ రెడ్డి, హరీష్, కోటేశ్వరరావు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లో చేరిన వరికోల్ బిఆర్‌ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/నడికూడ :** హన్మకొండ భవానీనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం యందు నడికూడ మండలం వరికోల్ గ్రామానికి చెందిన దాదాపు 50 మంది బీఆర్ఎస్ నాయకులు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం క్రమంగా పెరుగుతోందని,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి స్పందన లభిస్తోందని గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని,ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం,అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తోందని తెలిపారు.వరికోల్ గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం,ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.

## పక్షులను రక్షించుకుందాం

# ప్రకృతిని కాపాడుకుందాం

### పొలాల మధ్యలో గిజిగాడి గూళ్ళు.. ఆకట్టుకుంటున్న ప్రకృతి సోయగాలు

**ప్రజాపక్షం/చిట్యాల:** భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని కైలాపూర్ గ్రామానికి పోయో రహదారిలో గల పచ్చని పొలాల మధ్య ఆదివారం ఒక అరుదైన దృశ్యం ప్రత్యక్షమైంది. పొలం మధ్యలో ఉన్న ఒక ఈత చెట్టు కొమ్మలకు గిజిగాడి(వీవర్ బర్డ్) పక్షుల గూళ్లు వేలాడుతూ చూపరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. పంట పొలాల పచ్చదనం మధ్య ఆ గూళ్ల అందం చూసేవారికి కనివిందు చేస్తోంది. సాధారణంగా ఒకటి, రెండు గూళ్లు కనిపిస్తాయి. కానీ ఒకే చెట్టుపై ఇంత పెద్ద మొత్తంలో గూళ్లు కనిపించడం అరుదని చెప్పొచ్చు. గిజిగాడి పక్షిని ఇంజనీర్ పక్షి అని అనటానికి ఇక్కడి దృశ్యమే నిదర్శనంగా నిలుస్తోంది. గడ్డిపోచలతో ఎంతో నేర్పుగా గాలి వచ్చిన పడిపోకుండా, వాన నీరు లోపలికి రాకుండా అద్భుతంగా గూళ్లను అల్లుకున్నాయి. ఈత చెట్టు ముళ్ల మధ్య గూళ్లు కట్టడం వలన పాములు, ఇతర శత్రువుల నుండి కాపాడుకోవచ్చుననే కోణంలో గిజిగాళ్లు ఈత చెట్టును ఎంచుకున్నట్లుగా కనిపిస్తోంది. ఒకే చోట ఇన్ని గూళ్లు ఉండడం వాటి మధ్య ఉన్న ఐక్యతతో పాటు కుటుంబ బంధానికి నిదర్శనంగా చెప్పవచ్చు. ఈ పక్షులు రైతులకు సైతం కనువిందు చేయడమే కాకుండా ఎంతో మేలు చేస్తున్నాయి. పంట పొలాల్లోని చీడ పీడ పురుగులను, కీటకాలను ఏరి తిని పంట దిగుబడి పెరగడానికి తోడ్పడుతున్నాయి. అంతేకాకుండా రైతులు పొలంలో పని చేసేటప్పుడు ఈ పక్షులు చేసే కిచకిచ శబ్దాలు వారి అలసటను మరిపిస్తుంటాయి. రైతులు చెట్ల నీడలలో సేద తీరే క్రమంలో పక్షుల కిలకిల రాగాల విన్యాసాలతో అబ్బురపరుస్తుంటాయి. ప్రకృతిని, పక్షులను కాపాడుకుంటేనే భవిష్యత్తు తరాలకు పచ్చదనం మిగులుతుందని, మానవ మనుగడ మెరుగుపడాలంటే ఇలాంటి చెట్లను నరకకుండా కాపాడుకోవాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ ప్రకృతి అందం అందరిని ఆకట్టుకుంటుంది. ప్రకృతి ఒడిలో పక్షుల నిర్మాణ నైపుణ్యానికి ఇదొక చక్కని నిదర్శనం అంటూ సెల్‌ఫోన్‌లో చూపరులు బంధించుకుంటున్నారు.



## హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి



ప్రజాపక్షం/జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని బీజేపి మండల కమిటీ నాయకులు ఆదివారం సందర్శించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 70 మంది విద్యార్థులు ఉండగా హాస్టల్‌లో ప్రస్తుతం 30 మంది మాత్రమే ఉన్నారని తెలిపారు. కోతులు, దోమల బెడదతో పాటు వీధిదీపాలు లేకపోవడం, గేటు సరిగ్గా లేకపోవడంతో పందులు రావడం, మూడు నెలలగా సబ్బుల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, తదితర సమస్యల పరిష్కారానికి ప్రజావాణిలో అధికారుల దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తామని బీజేపి మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మారపల్లి రవి, నాయకులు రమేష్, మదన్ మోహన్, యాదగిరి గౌడ్, అక్షయ్, గోపాల్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గణపతి మంటపాలలో పల్లా పూజలు

ప్రజాపక్షం/జనగామ టౌన్: పట్టణంలోని 29వ వార్డుతోపాటు వివిధ వార్డులలో ఏర్పాటుచేసిన గణపతి మండపాలను ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదివారం సందర్శించారు. సుమారు 20 మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరులోని 5వ వార్డులో ఇంకుడు గుంతల నిర్మాణం

ప్రజాపక్షం/పాలకుర్తి: మండలంలోని చెన్నూరు గ్రామంలోని 5వ వార్డులో భూగర్భజలాల పరిరక్షణ కోసం స్వచ్ఛందంగా తన సొంత జేసీబీ ద్వారా ఇంకుడు గుంతల నిర్మాణ పనులను చేపడుతున్నట్లు వార్డు సభ్యుడు దొంతమల్ల గణేష్ తెలిపారు. వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకించి భూగర్భజలాలను పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వార్డు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భజలాలను కాపాడుదాం అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## వైభవంగా మహా అన్న ప్రసాద వితరణ

ప్రజాపక్షం/కమలాపూర్: మండలంలోని మర్రిపల్లిగూడెం గ్రామంలో శ్రీ సిద్ధి వినాయక యూత్ ఏర్పాటు చేసిన గణనాథుని మండపం వద్ద ఆదివారం మహా అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్స్పెక్టర్ పులిగిల్ల నవీన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత ప్రశాంతంగా భక్తి భావంతో కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషదాయకమని, చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా, సన్మార్గంలో నడుచుకోవాలని, యువత ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కదురు కవిత తిరుపతి, మాజీ సర్పంచులు, పలువురు ప్రజా ప్రతినిధులు, శ్రీ సిద్ధి వినాయక యూత్ కమిటి సభ్యులు, గ్రామస్థులు భారీగా పాల్గొన్నారు.

## అశోక్ కాలనీలో వైభవంగా గణపతి నవరాత్రోత్సవాలు



ప్రజాపక్షం/హనుమకొండటౌన్: హనుమకొండలోని 57వ డివిజన్ అశోక్ కాలనీలో గణపతి నవరాత్రోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజున మహా అన్నదాన వితరణ, హోమంతో పాటు చిన్నారులకు క్విజ్, వ్యాసరచన పోటీలను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చింత శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి సరోత్తం రెడ్డి మాట్లాడుతూ.గత 12 ఏళ్లుగా అశోక్ కాలనీలో గణేష్ నవరాత్రోత్సవాలను భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గత కొన్ని సంవత్సరాలుగా ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించామని చెప్పారు. ఈసారి కూడా అన్నదాన కార్యక్రమంలో స్టీల్ గ్లాసులు, ప్లాస్టిక్ రహిత ప్లేట్లను మాత్రమే ఉపయోగించి ప్లాస్టిక్ రహితంగా కార్యక్రమాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. కాలనీవాసులు, కమిటీ సభ్యుల సహకారంతోనే ఇది సాధ్యమైందని తెలిపారు.ఏడవ రోజు మహా అన్నదాన వితరణకు దాతలుగా వ్యవహరించిన నాగెల్లి వేణుగోపాల్, బిళ్ళ భగవాన్ రెడ్డి దంపతులకు కమిటీ తరఫున ప్రత్యేక అభినందనలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కమిటీ అధ్యక్షుడు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, మహిళలు, కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి పటిష్ఠ విద్యుత్ ఏర్పాట్లు



ప్రజాపక్షం/హనుమకొండ : వినాయక నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించేందుకు విద్యుత్ శాఖ పరంగా అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కాజీపేట సబ్ డివిజన్ లోని బంధం చెరువు, హన్మకొండ సిద్దేశ్వర గుండంను నేరుగా సందర్శించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ వినాయక నిమజ్జన కేంద్రాలు, ప్రధాన ఊరేగింపు మార్గాలు, గణేష్ మండపాల వద్ద విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు, స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు, స్టే వైర్లు, సర్వీస్ వైర్లు తదితర విద్యుత్ మౌలిక వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.నిమజ్జన ఊరేగింపు మార్గాల్లో విద్యుత్ లైన్లకు విగ్రహాలు, అలంకరణలు, ఫ్లెక్సీలు తగలకుండా పర్యవేక్షించాలని తెలిపారు. అవసరమైన చోట్ల విద్యుత్ తీగల ఎత్తు, లైన్ల పరిస్థితిని పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నిమజ్జన కేంద్రాల్లో తాత్కాలిక విద్యుత్ సదుపాయాలు కల్పించే సమయంలో భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, ఎర్తింగ్, తదితర రక్షణ పరికరాలను సక్రమంగా ఏర్పాటు చేయాలని సీఎండీ పేర్కొన్నారు. విద్యుత్ షాక్ ప్రమాదాలను నివారించేందుకు నిర్వాహకులకు అవసరమైన భద్రతా సూచనలు ఇవ్వాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ ఎస్ ఈ బి. సామ్య నాయక్, డి.ఈ సాంబ రెడ్డి, ఏ.డి.ఈలు శ్రీనివాస్ రెడ్డి యం.ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఏసిపి



ప్రజాపక్షం/రేగొండ: మండల కేంద్రానికి చెందిన దొగ్గేల పోచయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని సిద్దిపేట ఏసిపి గడ్డం సదన్ కుమార్, భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాది బొట్ల సుధాకర్ హైకోర్టు ప్రభుత్వ న్యాయవాదులు పరామర్శించి పార్థివ దేహానికి పూలమాలలు వేసి పోశయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కోలేపాక బిక్షపతి, మాదిగ జాగృతి అధ్యక్షులు గజ్జల పైడయ్య, మైస రమేష్, మైస బాబు(చంద్రన్న), గౌరవ అధ్యక్షులు ఆలూరు విజయ్, గజ్జల రమేష్, కోలేపాక రమేష్, గజ్జల నరేష్, గడ్డం మహేందర్, దొగ్గల సురేష్, దొగ్గల నరేష్, దొగ్గల కుమార్, కొలెపాక ప్రకాష్, కోలేపాక అఖిల్, యాస బాబు, యాస సాంబయ్య, కోడపాక రమేష్, సభ్యులు పాల్గొన్నారు.

## పుట్ట రవికి ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు పరామర్శ



ప్రజాపక్షం/హసన్ పర్తి : ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పుట్ట రవి తల్లి పుట్ట రాజమ్మ గారు ఇటీవల మృతి చెందడంతో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు 65వ డివిజన్లోని సుబ్బయ్యపల్లి గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి రాజమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పుట్ట రాజమ్మ మృతికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సంతాపం వ్యక్తం చేసి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రాజమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.అనంతరం 65వ డివిజన్ లోని మధుతండకు చెందిన పోరిక ప్రవీణ్ గారి తండ్రి పోరిక హరి గారు అనారోగ్యంతో ఉన్న విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో 65వ డివిజన్ అధ్యక్షులు నేదునూరి సునీల్,జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యల రామిరెడ్డి,మండల అధ్యక్షులు అశోక్ కుమార్, ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి, మాజీ మండల అధ్యక్షులు పోరెడి మహేందర్ రెడ్డి, 66వ డివిజన్ అధ్యక్షులు గౌరె కిరణ్, రెండవ డివిజన్ అధ్యక్షులు పుట్ట తిరుపతి, సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, మల్లేశం, వెంకటస్వామి, బలుకూరి శ్రీనివాస్, వసుకుల చిరంజీవి, పుట్ట కృష్ణస్వామి, పుట్ట సురేందర్, సంజీవ, రామంచ ఐలయ్య, యువ నాయకులు మట్ల విష్ణు, తిరుపతి, భీమ నాయక్, కుమార్, ప్రవీణ్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఊరేగింపులో డిజెలు వాడరాదు: ఎస్ఐ

ప్రజాపక్షం/చిట్యాల: వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా డిజెలకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాడడానికి అనుమతి లేదని స్థానిక ఎస్ఐ సతీష్ తెలిపారు. ఆదివారం ఎస్ఐ మాట్లాడుతూ డిజేల ద్వారా వచ్చే అధిక శబ్దం వలన వృద్ధులు, చిన్న పిల్లలు అనారోగ్యంతో ఉన్నవారికి ఇబ్బందులు కలిగే అవకాశం ఉందన్నారు. నిర్వాహకులు డిజెలను ఏర్పాటు చేయకుండా పోలీస్‌శాఖ సూచించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించి డిజేలను ఏర్పాటుచేసి వినియోగించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక ఊరేగింపులను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని చిట్యాల మండల ప్రజలకు, ఉత్సవ నిర్వాహకులకు ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

## విఘ్నేశ్వరుని మంటపాల వద్ద అన్నదానం



ప్రజాపక్షం/టేకుమట్ల: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండలంలోని పెద్దంపల్లి, పంగిడిపల్లి, వెలిశాల గ్రామాలలో ఏర్పాటుచేసిన విఘ్నేశ్వర స్వామి మండపాల వద్ద ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర స్వామి కమిటీ వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, వ్యాసనవేణి శ్రీలేఖ సతీష్ రావు, గంధం సారయ్య, బొడ్డు తిరుపతి, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కుమార్తె సారీ ఫంక్షన్‌కు హాజరైన ఎమ్మెల్యే పల్లా

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండలంలోని కొన్నె గ్రామ సర్పంచ్ కోదూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్ కుమార్తె ప్రసన్నలక్ష్మి నూతన వస్త్రాలంకరణ ఫంక్షన్ దివారం మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫంక్షన్‌కు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, నాయకులు ఫిరోజ్, సతీష్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, పూర్ణచందర్, శ్రీధర్‌గౌడ్, రవికుమార్, రాములు, చంద్రకళ, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య పరీక్షలకు హైదరాబాద్‌కు 40 మంది తరలింపు

ప్రజాపక్షం/బచ్చన్నపేట: ఆలీంపూర్‌లో మెడిసిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో మెరుగైన చికిత్స అవసరమైన 40 మంది రోగులను ఆదివారం హైదరాబాద్‌కు తరలించారు. తదుపరి వైద్య పరీక్షలు, చికిత్స కోసం ఆసుపత్రి యాజమాన్యం ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించింది. గ్రామ సర్పంచ్ పాకాల నాగలక్ష్మి విజ్ఞప్తి మేరకు శిబిరం ఏర్పాటుచేసినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. గ్రామీణులకు ఇలాంటి వైద్య శిబిరాలు మరిన్ని నిర్వహించాలని గ్రామస్థులు కోరారు.

## పాఠశాలల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం

ప్రజాపక్షం/దేవరుప్పుల: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆదివారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణలోని చెత్తాచెదారం, కలుపు మొక్కలు, పొదలను తొలగించి శుభ్రం చేశారు. తరగతి గదుల పరిసరాలు, ఆట స్థలాలు, నీటి వనరుల వద్ద పరిశుభ్రత చర్యలు చేపట్టారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు పరిశుభ్రతను నిరంతరం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమాన్ని ఎంపీడీవో మేనక పర్యవేక్షించారు.

## కొత్తగూడ ఇన్‌చార్జ్‌గా రేంజ్ ఆఫీసర్ ప్రసాద్‌రావు



**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రసాద్‌రావు ఇన్‌చార్జ్ బాధ్యతలు ఆదివారం స్వీకరించారు.ప్రస్తుతం గూడూరు రేంజ్ ఆఫీసర్‌గా కొనసాగుతున్న ప్రసాద్‌రావుకు కొత్తగూడ ఆదనపు బాధ్యతలు అప్పగించారు. ఇటీవలకల్ప వివాదం నేపథ్యంలో కొత్తగూడలో పనిచేసిన అటవీశాఖ అధికారులను సస్పెండ్ కావడంతో గూడూరు రేంజ్ ఆఫీసర్ ప్రసాద్‌రావుకు ఇన్‌చార్జ్ కొత్తగూడ రేంజ్ ఆఫీసర్‌గా నియమించారు

## బాధిత కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** జయశంకర్‌జిల్లా మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామానికి చెందిన ఎంఎంఎస్ మాదిగ మహిళా సమాఖ్య మొదటితరం నాయకురాలు జిల్లెల కొండమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఏడవ రోజు ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకుడు అంబాల చంద్రమౌళి ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయంగా 2000 నగదు,50 కిలోల బియ్యం అందజేసారు.ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ కొండమ్మ మృతి ఎమ్మార్పిఎస్‌కు తీరని లోటని,వారి ఆత్మక శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థిస్తున్నానని,వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్, ఎంఎస్‌పి జిల్లా నాయకులు నోముల శ్రీనివాస్, బట్టు విజయ్‌కుమార్, మేకల రమేష్, దోర్నాల రాజెందర్, తూటిచెర్ల దుర్గయ్య, జిల్లెల నాగరాజు,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గణనాధునిని దర్శించుకున్న బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 19 వ వార్డు లో గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన వివిధ మండపాలను వినాయకులను బిఆర్ఎస్ నాయకుడు మాడ హరీష్ రెడ్డి మాడ హరీష్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో 19 వ వార్డు అధ్యక్షుడు బాపు రావు, సీనియర్ నాయకులు బానోత్ రాజు నాయక్, వనం అనిల్, చిన్నాల ప్రవీణ్, పెరటి అభిలాష్ రెడ్డి, చీకటి గణేష్, సాయి కుమార, లక్కీ తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లిలో కాంగ్రెస్‌కు గులాబీ షాక్!



**ప్రజాపక్షం/ములుగుః** మల్లంపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీకి చెందని పలువురు నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్‌లో చేరారు. ములుగు జిల్లా తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణరావు సమక్షంలో, మల్లంపల్లి మండలాధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గోల్కొండ రాజు, మేరుగు రాజుతో పాటు పలువురు నాయకులు గులాబీ కండువా కప్పుకున్నారు. వారిని లక్ష్మణరావు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ మల్లంపల్లి మండలాన్ని అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం మండలాన్ని తామే ఏర్పాటు చేసినట్లు గొప్పలు చెప్పుకోవడం తప్పా..పరిపాలనకు అవసరమైన శాశ్వత భవనాలు నిర్మించకుండా ఇన్‌చార్జి అధికారులతోనే పాలన సాగిస్తోందని విమర్శించారు. మల్లంపల్లి అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్‌లో చేరిన గోల్కొండ రాజు, మేరుగు రాజు మాట్లాడుతూ మల్లంపల్లి మండల అభివృద్ధితో పాటు బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో ఒన్నాల మహేష్, బత్తిని అజయ్, ముడెద్ల నవీన్, గోల్కొండ మహేందర్, పల్లెబోయిన అరవింద్, రుత్విక్, ఎండి అఫ్సర్, కూరాకుల వంశీ, కార్తీక్, గుండ కర్ణాకర్, గాజు అజయ్, ఎస్‌కే పాషా తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ సర్పంచ్ ఆకుల మల్లేష్, మాజీ ఎంపిటిసి మాచర్ల ప్రభాకర్, మొర్రి రాజు యాదవ్, నారోజు హరినాథ్, శ్రీనివాస్‌రెడ్డి, పాషా, జాని, బక్కి శ్రీను, నాయిల ప్రభాకర్, తూర్పాటి మధు, సుధాకర్‌రెడ్డి, రాయల్ రవి, సతీష్, సంపత్, గోవిందనాయక్, గోపాలరెడ్డి, వినయ్ కుమార్, ఏటూరునాగారం సర్పంచ్ శ్రీలత, జంగాలపల్లి సర్పంచ్ మోహన్, భూక్య మురళి, బుల్లెట్ ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.


## జాతీయ రక్తదాత పురస్కారం అందుకున్న కామిడి సతీష్ రెడ్డి



75 సార్లు రక్తదానం

**ప్రజాపక్షం/చిట్యాలః** మండలంలోని జడల్పేట గ్రామానికి చెందిన రక్తదాత 75 సార్లు రక్తదానం చేసిన కామిడీ సతీష్ రెడ్డి జాతీయ సేవా పురస్కారం అవార్డు అందుకున్నారు. ఆదివారం భారత్ రక్త ధామ్ సేవ మిషన్ అసోసియేషన్ జాతీయ ఉత్తమ సేవా పురస్కార్ అవార్డు 2026కు అధిక సార్లు రక్తదానం చేసినందుకు గాను యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలో పిస్ఆర్ కన్వెన్షన్‌లో జరిగిన జాతీయ ఉత్తమ రక్తదాత అవార్డును ముఖ్య అతిధిగా వరల్డ్ బుక్ రికార్డ్ ఆఫ్ బ్లడ్ డోనర్ డాక్టర్ సంపత్ కుమార్, ప్రముఖ ఇన్ఫ్లుయెన్సర్ గౌతమ్ సంస్థ అధ్యక్షుడు కురుమేటి నవీన్ తదితరులు సన్మాన పత్రం శాలువాతో సన్మానించి ఈ అవార్డును అందజేసారన్నారు. రక్తదాతగా సతీష్‌రెడ్డి సేవలు ఎనలేనివి అని అతిథులు కొనియాడారన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అధిక సార్లు రక్తదానం చేసిన వారికి ఈ అవార్డు అందజేస్తారని తెలిపారు. సుమారు 75 సార్లు రక్తదానం చేసినందుక సతీష్‌రెడ్డికి జాతీయ పురస్కారం అందుకున్నారు. సతీష్‌రెడ్డి జాతీయ ఉత్తమ రక్తదాన అవార్డు అందుకున్నందుకు జడల్‌పేట గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. సతీష్‌రెడ్డి మాట్లాడుతూ రక్తదానం ఇతరుల ప్రాణాలను కాపాడుతుందనే లక్ష్యంతో రక్తదానం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు.

# విద్యుత్ తీగ తెగి గొర్రె మృతి



**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలం న ర్సింహాసాగర్ గ్రామంలో విద్యుత్ షాక్‌కు గొర్రె చనిపోయిన సంఘటన చో టుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకా రం.. గ్రామానికి చెందిన శతకోటి వీరయ్య అనే రైతుకు చెందిన గొర్రె స్థానిక జామాయిల్ తోటలో మేపుతుండగా ఈ ప్రమాదం జరిగింది. తోట సమీపంలోని గుమ్మడి సారయ్య అనే వ్యక్తికి చెందిన చేను వద్ద గాలివనతో వర్షం వచ్చి విద్యుత్ తీగ తెగి తోటలో పడిఉంది గొర్రెల కాపరి గమనించలేదు అటు వైపు వెళ్లిన గొర్రె అకస్మాత్తుగా విద్యుత్ షాక్‌కు గురికావడంతో అక్కడికక్కడే ప్రానం కోల్పోయింది. జీవనాధారమైన పాడి పశువులు మృతి చెందడంతో బాధితుడు వీరయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి ప్రమాదానికి గల కారణాలను పరిశీలించాలని, నష్టపోయిన తమ కుటుంబానికి తగిన పరిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు వేడుకుంటున్నారు.

## ముక్తీశ్వర ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మహా అన్నదానం



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** అన్ని దానాలాకెల్లా అన్నదానం మిన్న,అన్నం పరబ్రహ్మ స్వరూపమని మన పెద్దలు చెబుతుంటారు.అన్నదానంతో ఆకలి దీర్చడం సాక్షత్తూ భగవంతునికి నైవేద్యం సమర్పించినట్లేనని మన పూర్వీకుల నుండి సాంప్రదాయం కొనసాగుతుంది.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం గ్రామంలోని శ్రీ ముక్తీశ్వర ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయకుని మండపం సన్నిధిలో ఆదివారం మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు 300 మంది భక్తులు అన్నదానంలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ మహా అన్నదాన కార్యక్రమం భక్తులను ఆకట్టుకోగా ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి,ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్,ఆలయ ధర్మకర్త గండెసిరి సత్యనారాయణ,కిరాణ సంఘం అధ్యక్షులు గండెసిరి మదుసూధన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,స్థానికులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపి మాలోత్ కవిత



**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బొద్దుగొండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముక్క లక్ష్మణరావు తల్లి ముక్క నారాయణమ్మ ఇటీవల మృతి చెందగా ఆదివారం మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత హరిత కటికనేని ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతిరాలి కుటుంబ సభ్యలను పరిమార్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు దైర్యం చెప్పి ఓదార్చారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పర్కాల శ్రీనువాస్‌రెడ్డి, రవిందర్ రెడ్డి, వెంకన్న గౌడ్ గూడూరు మండల నాయకులు పాల్గొన్నారు.

## మామూనూరు ఎయిర్‌పోర్ట్‌కు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలి



**ప్రజాపక్షం/ములుగు:** మామునూరు విమానాశ్రయానికి బహుజన వీ రుడు, గౌడ జాతి ఆత్మగౌరవ ప్రతీక సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని తెలంగాణ గౌడ సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు తోటకూరి శ్రీకాంత్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షగా ఉన్న మామునూరు విమానాశ్రయ అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్న నేపథ్యంలో, చారిత్రక ప్రాధాన్యత కలిగిన సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరును విమానాశ్రయానికి పెట్టి ఆయనకు తగిన గౌరవం కల్పించాలని కోరారు. వరంగల్ ప్రాంతంతో పాపన్న గౌడ్‌కు ఉన్న చారిత్రక అనుబంధాన్ని గుర్తిస్తూ విమానాశ్రయానికి ఆయన పేరు పెట్టడం సముచితమని పేర్కొన్నారు. ఈ నిర్ణయం ద్వారా ఆయన పోరాట స్ఫూర్తి వీరగాథ భవిష్యత్ తరాలకు చేరుతాయని అన్నారు. గౌడలు, బహుజనులు, ఉత్తర తెలంగాణ ప్రజల ఆకాంక్షలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని తోటకూరి శ్రీకాంత్ గౌడ్ కోరారు.

## ఎంపిడిఒ కార్యాలయంలో ప్రజావాణి

**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగురు):** సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు తమ సమస్యలను పిర్యాదుల పరిష్కారానికి ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాల్సిందిగా ఆయన ప్రకటనలో కోరారు.


## నిబంధనల ప్రకారమే అంగన్‌వాడీ టీచర్ల నియామకం

### దళారులను నమ్మి మోసపోవద్దు

### సిడిపిఓ రాధిక

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** దళారులను నమ్మి మోసపోవద్దని నిబందనల ప్రకారమే నియామకాలు జరుగుతాయని సిడిపిఓ రాధిక ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు.మహాదేవపూర్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల నియామకానికి దృవ పత్రాల పరిశీలన 20 నుండి ఈ నెల 24వ తేదీ వరకు జరుగుతుందని,పరిశీలను ఏర్పాటు పూర్తి చేసామని తెలిపారు.అంగన్వాడీ టీచర్ నియామక ప్రక్రియ పూర్తిగా నిబందనల ప్రకారం జరుగుతుందని అభ్యర్థుల మెరిట్ రిజర్వేషన్,నిబందనలను అనుసరించి నియామకాలు చేపడతామని,ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్తూ డబ్బులు డిమాండ్ చేసి ప్రలోభాలకు లోను చేసి మోసం చేసే దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. నియామక ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని అభ్యర్థులు నిర్ణీత తేదీల్లో అవసరమైన ఒర్జినల్ దృవపత్రాలతో హాజరై పరిశీలన పర్తి చేసుకోవాలని తెలిపారు.

## లడ్డూ వేలానికి స్వస్తి... కూపన్‌తోనే ప్రసాదం




ప్రజాపక్షం/నెక్కొండ: గణపతి ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే లడ్డూ వేలానికి ఈసారి పలుచోట్ల స్వస్తి పలుకుతున్నారు. వేలంలో లడ్డూను దక్కించుకున్న కొందరు ప్రకటించిన మొత్తాన్ని చెల్లించకపోవడంతో నిర్వాహకులకు చుక్కలు కనిపించాయి. డబ్బు వసూలు కోసం వారి ఇళ్ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దీనితో ఈసారి కూపన్ విధానాన్ని అమలు చేస్తున్నారు. భక్తులు కూపన్ తీసుకుంటే, లక్కీ డ్రా ద్వారా విజేతలకు లడ్డూ అందజేస్తారు. ముందుగానే డబ్బు సమకూరడంతో నిర్వాహకులకు బకాయిల బెడద తప్పనుంది.

## ఘనంగా గణపతి పూజ



ప్రజాపక్షం/నర్సంపేట: అభ్యుదయ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి పూజను పురస్కరించుకొని బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం అభ్యుదయ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఫ్లోర్ లీడర్ జూలూరు రోజా రాణి 28వ వార్డు కౌన్సిలర్, పార్లమెంట్ కోకన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, నర్సంపేట నియోజకవర్గ నాయకులు జూలూరు మనీష్ గౌడ్, జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షులు బానోత్ రమేష్, చెన్నారావుపేట మండల బిజెపి నాయకులు సాంబరాజు తదితరులు పాల్గొన్నారు

### జోరుగా అన్నదాన కార్యక్రమాలు

ప్రజాపక్షం/కాళేశ్వరం: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వాడవాడలో కొలువుదీరిన లంబోదరునికి



నిత్య పూజల కైంకర్యాలతో పాటు గణనాథుని సన్నిధిలో భక్తుల స్వీయ పూజలతో పాటు మహా అన్నదాన కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి.వినాయక నిమజ్జనం సమీపిస్తుండటంతో గణేశుని మండపాల వద్ద ఆయా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో పోటాపోటీగా మహా అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం ప్రత్యేకత సంతరించుకున్నాయి.

# ప్రజా సమస్యల పక్కదారికి కుట్ర



ప్రజాపక్షం/నర్సంపేట: తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పక్కదారి పట్టించడానికి అధికార విపక్ష ప్రతిపక్ష పార్టీలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. నర్సంపేటలోని పార్టీ కార్యాలయంలో నేడు డివిజన్ కార్యదర్శి అద్దూరి రాజు అధ్యక్షతన జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి పార్టీలు ప్రజా సమస్యలు చర్చించకుండా ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను తీర్చే వైపు ఆలోచన చేయకుండా పరస్పర ఆరోపణలు, సవాలు, ప్రతి సవాళ్లతో కాలం వెళ్లబోస్తున్నారన్నారు. ఇది పాలకవర్గ పార్టీలు అనుకోని రాష్ట్ర ప్రజానీకాన్ని చులకన చేయటమే ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలన్నారు. అధికార పార్టీకి మూడు సంవత్సరాల తర్వాత ప్రతిపక్ష నాయకుల భూముల విషయం గుర్తొచ్చిందా అని ఆయన ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీ తమ తప్పులు తప్పించుకోవడానికి అధికార పార్టీ మీద ఆరోపణలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కరెంటు కోతలు పెరిగినివాస ప్రాంతాలలో ముఖ్యంగా పట్టణాలు గ్రామాలలో కరెంటు ఎప్పుడు పోతుందో, ఎప్పుడు వస్తుందో తెలియని అయోమయ స్థితి నెలకొందన్నారు. వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత కరెంటు మాటలు నీటి మీద రాత లాగా మారాయని ఆరోపించారు. రైతాంగం కరెంటు కోతలకు తీవ్ర ఇబ్బందులు పడుతుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మాస్ లైన్ నాయకులు కోడి సోమయ్య, మైదం పాణి కత్తుల కొమరయ్య, చెన్నమల ఆలోచన, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి నర్సింహారావు, జిల్లా అధ్యక్షులు బోయినపల్లి అజయ్, రాష్ట్ర పిడిఎస్యూ మహిళా కోకన్వీనర్ అనూష, జిల్లా సహాయ కార్యదర్శి అలవాల నరేష్, వినయ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిది రోజులు...భోజన ప్రియుల సందడి!

### మండపం ఏదైనా...అన్నదానం ఉంటే చాలు! ఎక్కడ రుచి బాగుంది? అంటూ ఫుడ్ రివ్యూలు




ప్రజాపక్షం/నెక్కొండ: గణపతి నవరాత్రులు వచ్చాయంటే భక్తి ఒక్కటే కాదు..అన్నదానాల సందడి కూడా మొదలవుతుంది. పల్లె, పట్టణం, మండలం, జిల్లా కేంద్రం..చివరకు గిరిజన తండాల వరకు గణపతి మండపాల వద్ద తొమ్మిది రోజులూ అన్నదాన కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. దీనితో భక్తులతో పాటు భోజన ప్రియులకు ఇది తొమ్మిది రోజుల పండగగా మారింది. ఉదయం పూజ... మధ్యాహ్నం అన్నదానం....సాయంత్రం మరో మండపంలో ప్రసాదం...రాత్రికి ఇంకో చోట భోజనం! ఇలా రోజుకో మండపం..పూటకో మెనూ అన్నట్టుగా కొందరు భోజన ప్రియులు అన్నదాన కేంద్రాలను చుట్టేస్తున్నారు. తిన్న చోటే తినకుండా అక్కడ పప్పు బాగుంటుంది..ఇక్కడ కూర అదిరిపోయింది..ఫలానా మండపంలో పాయసం సూపర్ అంటూ అక్కడికక్కడే ఫుడ్ రివ్యూలు ఇచ్చేస్తున్నారు. దీనితో నిర్వాహకులు అప్రమత్తమయ్యారు. ఈసారి అన్నదానికి వచ్చే వాళ్లు రుచి గురించి ఏం అంటారో! అంటూ వంట విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. అనుభవం ఉన్న వంటవాళ్లను పిలిపించి రుచికరమైన భోజనం సిద్ధం చేయిస్తున్నారు. కొందరు నిర్వాహకులైతే వంట మొదలయ్యే ముందు నుండే ఉప్పు, కారం, పప్పు, కూరల రుచిని పరిశీలిస్తున్నారట! మరోవైపు భోజన ప్రియుల మధ్య కూడా మౌఖికంగా రివ్యూలు పరుగులు తీస్తున్నాయి. నిన్న అక్కడ తిన్నాం..ఇవాళ ఇక్కడ చుద్దాం..రేపు ఏ మండపం? అంటూ ప్లాన్ చేసుకుంటున్న వారి సంఖ్య తక్కువేమీ కాదు. మొత్తానికి గణపతి నవరాత్రులు భక్తులకు ఆధ్యాత్మిక సందడిని పంచుతుంటే..భోజన ప్రియులకు మాత్రం తొమ్మిది రోజుల ఫుడ్ ఫెస్టివల్‌గా మారాయి. అయితే అన్నదానాల అసలు ఉద్దేశ్యం భక్తులకు సేవ చేయడమేనని గుర్తుంచుకుంటూ, ఆహారాన్ని వృథా చేయకుండా ప్రసాదంగా స్వీకరించాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## పట్టభద్రుల ఓటర్ల నమోదుపై రాజకీయ పార్టీల దృష్టి

ప్రజాపక్షం/నెక్కొండ: వరంగల్..ఖమ్మం..నల్లగొండ పట్టభద్రుల ఎంఎల్‌సి నియోజకవర్గ ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీల దృష్టి పడింది. కొత్తగా అర్హత పొందిన పట్టభద్రుల ఓటర్లను గుర్తించి నమోదు చేయించేందుకు ఆయా పార్టీల ప్రతినిధులు గ్రామాలు, పట్టణాల్లో ఇప్పటి నుండే కసరత్తులు ప్రారంభిస్తున్నట్లు తెలుస్తోంది. పట్టభద్రుల నియోజకవర్గంలో ఓటరుగా నమోదు కావాలంటే సంబంధిత నియోజకవర్గంలో సాధారణ నివాసి అయి ఉండడంతో పాటు, అర్హత తేదీకి ముందు కనీసం మూడేళ్లకు భారతదేశంలోని విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడై ఉండాలి. ఇందుకోసం ఫారం 18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. డిగ్రీ సర్టిఫికేట్ మార్కుల మెమో తదితర అర్హత పత్రాలను నిబంధనల ప్రకారం సమర్పించాల్సి ఉంటుంది. ఓటర్లను గుర్తించి జాబితాలో చేర్పించడంపై రాజకీయ పార్టీల్లో ఆసక్తి పెరుగుతుంది. తమకు అనుకూలంగా ఉండే ఓటర్లను సమీకరించాలనే రాజకీయ లెక్కలతో పాటు, అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత కూడా ఉందన్న చర్చ సాగుతోంది. ఎంఎల్‌సి ఎన్నికల వేడి మొదలుకాకముందే పట్టభద్రుల ఓటర్ల జాబితా రాజకీయ పార్టీలకు తొలి పరీక్షగా మారుతోంది.

## మూడు దశాబ్దాల భక్తికి అన్నదాన సేవ తోడు

ప్రజాపక్షం/ఖిలా వరంగల్: మూడు దశాబ్దాలుగా గణపయ్య సేవను నిరంతరంగా కొనసాగిస్తున్న ఏకశిలా యూత్ అసోసియేషన్ భక్తుల సేవాభావం మరింత బలాన్ని స్తోంది. బొడ్రాయి వద్ద ఏకశిలా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గత కొన్నేళ్లుగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మారేపల్లి రుక్మిణి వెంకన్న(కన్నా యార్డ్స్), గునుగుంట్ల కృష్ణవేణి..శ్రీనివాస్ నాయుడు(బ్రిక్స్ తయారీ కంపెనీ) దంపతులు అన్నదాతలుగా నిలిచి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదానం చేసే అవకాశం కోసం ఎదురు



చూస్తున్నామని, గత ఏడాది దేవి నవరాత్రుల సమయంలో ఆ అవకాశం లభించగా, ఇప్పుడు గణపతి నవరాత్రుల్లోనూ స్వామివారి సేవలో భాగస్వాములు కావడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవకాశం భగవంతుడు ప్రసాదించిన వరంగా భావిస్తున్నామని తెలిపారు. ఏటా ఉత్సవాలు నిర్వహించడమే కాకుండా, మూడు దశాబ్దాలుగా కష్టనష్టాలను లెక్క చేయకుండా గణపయ్యపై అంచంచలమైన భక్తితో ఉత్సవాలను కొనసాగిస్తున్న నిర్వాహకుల సేవాభావాన్ని పలువురు అభినందించారు. భక్తి, సేవ, సామాజిక ఐక్యతకు గణపతి నవరాత్రులు వేదికగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ దేవేందర్, కొమ్ము శ్రవణ్, దిగువ సందీప్, ప్రదీప్, మేకల అనిల్, శరత్, చింటూ, అరవింద్, మారేపల్లి రాహుల్, సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎఐకెఎంఎస్ నాలుగవ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి



ప్రజాపక్షం/ నర్సంపేట: ఈనెల 28, 29, 30వ తేదీలలో ఖమ్మం జిల్లా కేంద్రం లో జరుగే అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) నాలుగవ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐకెఎంఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు జక్కుల తిరుపతి, ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజులు అన్నారు. నర్సంపేట పట్టణంలోని పాకాల జంక్షన్ నుండి ఆదివారం ఏఐకెఎంఎస్ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దున్నేవానికి భూమి కావాలని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ వ్యతిరేక విధానాలపై పోరాడుదాం అని వ్యవసాయక విప్లవం వర్ధిల్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, జిల్లా నాయకులు భీమగాని మల్లయ్య, ఉపాధ్యక్షులు గట్టి కృష్ణ, ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి బండి కుమార్, నర్సంపేట డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు పరిగెల కుమార్ స్వామి, గొర్రె ప్రదీప్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిలివేరు పూలక్క, పివైఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటస్వామి, రంజిత్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు అజయ్, వీరస్వామి, ఎల్లబోయిన ఐలయ్య, రమేష్, మల్లేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవం

### అధ్యక్షుడిగా తోట రమేష్

ప్రజాపక్షం/ఖిలా వరంగల్: కరీమాబాద్ దసరా రోడ్డులోని మున్నూరు కాపు సంఘం భవనంలో సంఘం 23వ వార్షికోత్సవం,



సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2024...26 రెండేళ్ల కాలానికి సంబంధించిన జమ ఖర్చులు, బ్యాలెన్స్ షీట్‌ను సభ్యుల ముందు సమర్పించగా, సర్వసభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో భాగంగా ప్రతి సభ్యుడికి రూ. 25వేల విలువైన వెండి కాయిన్‌ను అందజేశారు. అనంతరం 2026...28 రెండేళ్ల కాలానికి నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తోట రమేష్, గౌరవ అధ్యక్షుడిగా బండి కుమారస్వామి, ఉపాధ్యక్షుడిగా బండి వీరన్న, ప్రధాన కార్యదర్శిగా లక్కాకుల శ్యామ్, సహాయ కార్యదర్శిగా బొల్లి ప్రతాప్, కోశాధికారిగా తోట సురేష్, సహాయ కోశాధికారిగా కొమ్మిని రాజేందర్‌లు ఎన్నికయ్యారు. ఆర్గనైజర్లుగా బండి మోహన్, కోల చంద్రమౌళి, పల్లం సురేష్, కార్యవర్గ సభ్యులుగా పల్లం రాజు, గజ్జల ఉపేందర్, బజ్జూరి వాసు, కస్తూరి వంశీలు ఎన్నికయ్యారు. గౌరవ ముఖ్య సలహాదారులుగా వగిలిశెట్టి అనిల్ కుమార్, పల్లం రవి, కస్తూరి నాగరాజు, బండి సమ్మయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్మోగిన వేద మంత్రాలు.. భక్తితో పులకించిన గణనాథుడి ఆలయం

ప్రజాపక్షం/నెక్కొండ: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నెక్కొండలోని చల్లా గోదాముల స్వయంభూ గణపతి ఆలయ ప్రాంగణంలో ఆదివారం



ఆధ్యాత్మిక సందడి నెలకొంది. లక్ష్మీ గణపతి, రుద్ర సహిత గణపతి హోమాలను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వయంభూ గణపతికి పంచామృతాలు, పండ్లు, మంగళ ద్రవ్యాలతో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించారు. అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చల్లా కుటుంబ సభ్యులతో పాటు సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, కుసుమ చెన్నకేశవులు, కొమ్ము రమేష్ యాదవ్, తాటిపల్లి శివకుమార్, దేవనబోయిన వీరభద్రయ్య, సుధా మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చార్ల మానయ్య వర్ధంతి వేడుకలు



ప్రజాపక్షం / హత్నూర: హత్నూర మండలం లింగాపూర్ గ్రామంలో స్వర్గీయ చార్లమానయ్య వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని చార్ల మానయ్య విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మానయ్య ఉపాధ్యాయునిగా ,రాజకీయ నాయకునిగా సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన చేసిన సేవలు ఆయన ఆశయాలు ప్రజల గుండెల్లో చిరస్థాయి గా నిలిచిపోతాయన్నారు. గ్రామాభివృద్ధి ,ప్రజాసేవ పట్ల ఆయన చూపిన అంకిత భావాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లింగాపూర్, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు , ఉపసర్పంచ్ వార్డు సభ్యులు యువకులు ,చార్ల మానయ్య కు ఘనంగా నివాళులు అర్పించారు.

## ఇ-చలాన్ పేరుతో సైబర్ మోసం.. రూ 85 వేల నష్టం

ప్రజాపక్షం/గూడూరు; ఈచలాన్ పేరుతో వచ్చిన అనుమానాస్పద ఏపీకే ఫైల్ను ఓపెన్ చేయడంతో ఓ వ్యక్తి తన బ్యాంక్ ఖాతాలోని రూ 85 వేల నగదు ను కోల్పోయిన ఘటన మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. బాధితుడు షేక్ ఆసిఫ్ తెలిపిన వివరాల ప్రకారం ఆర్టీవో ఈ చలాన్ పేరుతో వచ్చిన ఫైల్ను ఓపెన్ చేసిన అనంతరం ఆయన బ్యాంక్ ఖాతా నుంచి నగదు మాయమైంది.అంతటితో ఆగని సైబర్ నేరగాళ్లు ఆసిఫ్ వాట్సాప్ ఖాతాను సైతం హ్యాక్ చేసినట్లు సమాచారం ఆయన వాట్సాప్లోని కాంటాక్ట్ నంబర్లకు గుర్తుతెలియని మెసేజ్లు అనుమానాస్పద లింకులు పంపుతున్నట్లు బాధితుడు తెలిపారు. దీంతో తన స్నేహితులు బంధువులు పరిచయస్తులు అప్రమత్తంగా ఉండాలని తన నంబర్ నుంచి వచ్చే ఎలాంటి మెసేజ్లకు స్పందించవద్దని కోరారు. తెలియని లింకులు క్లిక్ చేయకూడదని అనుమానాస్పద వ్యక్తులకు డబ్బులు పంపవద్దని సూచించారు.ఈసందర్భంగా బాధితుడు ఆసిఫ్ మాట్లాడుతూ తనకు జరిగిన నష్టం మరెవరికీ జరుగకుడదని ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆవేదనతో విజ్ఞప్తి చేశారు.

## లక్ష్మణ్ నాయక్ దాడి ఘటనపై విచారణ.

ప్రజాపక్షం / వేలేరు : హనుమకొండ జిల్లా వేలేరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మురావత్ లక్ష్మణ్ నాయక్ పై ఇటీవల ధర్మసాగర్ మండలంలోని శాయిపేట గ్రామశివారులో జరిగిన దాడి ఘటనకు సంబంధించి ఆదివారం ధర్మసాగర్ సి ఐ శ్రీనివాస్ వేలేరు ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని సద్దాంహుస్సేన్ నివాసంలో విచారించారు.లక్ష్మణ్ నాయక్ పై దాడి ఘటనకు దారితీసిన పరిస్థితులు, దాడికి గల కారణాలు, ఇందులో మరెవరి ప్రమేయం ఉంది ఎంత మంది పాల్గొన్నారు , వీరి ఎవరి ప్రోద్భలంతో దాడికి పాల్పడ్డారు అనే కోణాల్లో పోలీసులు వివరాలు సేకరించినట్లు తెలుస్తోంది, దాడి ఘటనకు సంబంధించిన ఆధారాలను పూర్తి స్థాయిలో విచారణ జరిపిన అనంతరం పోలీసులు పూరివివరాలు వెల్లడించే అవకాశం నెలకొంది.

## గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ఘనంగా అన్నప్రసాద కార్యక్రమం



ప్రజాపక్షం / సంగారెడ్డి : గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఘనంగా అన్న ప్రసాద కార్యక్రమం , 51 మందితో మంగళహారతి సంగారెడ్డిలోని ప్రశాంత్ నగర్ కాలనీతో పాటు సంగారెడ్డి వాసుల ఆధ్యాత్మిక ,సమైక్యత కు వేదికాగా శ్రీ సంజీవని ఉమామహేశ్వర శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అశోక్ కొత్తపల్లి జోత్స్న కొత్తపల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అన్నప్రసాద కార్యక్రమానికి భక్తులు కాలనీ వాసులు , సంగారెడ్డి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి ఎమ్మెల్సీ అంజిరెడ్డి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు దేశ్పాండే హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. నిర్వాహకులు భక్తులు, ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అన్న ప్రసాద పంపిణిని నిర్వహించారు. కార్యక్రమం విజయవంతం కావడంతో నిర్వాహకులు పలువురు అభినందించారు.

## గజానన పరపతి సంఘం సర్వ సభ్య సమావేశం



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : గజానన పరపతి సంఘం 36వ సంవత్సర సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం హనుమకొండ పద్మాక్షి రోడ్ ఏర్పాటు చేశారు. స్థానిక ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణం నందు ఈ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రతి సభ్యుని వాటాధనం 82,200 ఉన్నదని, వంద మంది సభ్యులు ఉన్నారని, ఇట్టి సమావేశంలో నూతన తీర్మానాలుగా 50 పైసల వడ్డీ, ఎవరైనా సభ్యులు చనిపోతే 15000 రూపాయలు ఇవ్వాలని తీర్మానించడం జరిగింది. అలాగే 2026 సంవత్సరం నుండి 2028 సంవత్సరం వరకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారి గండె కృష్ణ ఎన్నికలను నిర్వహించగా అధ్యక్షులుగా కనుకుంట్ల రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా పోలు లక్ష్మణ్, కోశాధికారి ఉడుతబోయిన కరుణాకర్, ఆడిటర్ తుమ్మేటి ఉమాశంకర్, డైరెక్టర్లుగా ఆకుతోట సంజీవ, తుమ్మేటి సదానందం లను ఎన్నుకోవడం జరిగింది.

## బమ్మెరలో ఘనంగా పోతన జయంతి



ప్రజాపక్షం/పాలకుర్తి: సహజ కవి బమ్మెర పోతన జయంతి మండలంలోని బమ్మెర గ్రామంలో ఆదివారం బమ్మెర పోతన స్మారక కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పోతన రచించిన భాగవతం ద్వారా అందించిన సందేశం అందుకుని ముందుకు సాగితే ఆయనకు మనం అందించే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జిట్టబోయిన రమ్య ప్రశాంత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, ఆచార్యులు ఆచార్య, ప్రసాద్, రామాచార్యులు, ఉపేందర్, సోమసత్యం, భుజేందర్, భాస్కర్, సురేష్, నరేష్, ఉప్పలయ్య, కొమురయ్య, బిక్షం, సోమనారాయణ, వెంకన్న, అంజమ్మ, సోమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం

ఐసిడిఎస్ ప్రాజెక్టు పరకాల సిడిపిఓ స్వాతి

ప్రజాపక్షం/నడికూడ: పరకాల ప్రాజెక్టు పరిధిలోని నడికూడ మండల కేంద్రములోని రాయపర్తి సెక్టార్ పులిగిల్ల I అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడీపీవో స్వాతి హాజరై మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు,చిన్నారులు, తల్లులు ఆరోగ్యకరమైన,పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.పోషకాహారం ద్వార తల్లిబిడ్డ ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చని చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న బాలామృతాన్ని తప్పనిసరిగా అందించి వారి ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లులు సహకరించాలని సూచించారు.ఇందులో భాగంగా పోషణ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంతో పోషణ అభియాన్ బీసి బిక్షపతి,రాయపర్తి సెక్టార్ సూపర్వైజర్ శ్రీదేవి,హెల్త్ డిపార్ట్మెంటు సూర్యకాంతం,హెల్త్ సూపర్వైజర్ ప్రశాంతి,ఏఎన్ఎం,శారద,పాఠశాల హెడ్మాస్టర్ సంపతి రెడ్డి,టీచర్ సతీష్, అంగన్ వాడీ టీచర్ రాజేశ్వరి, హేమలత,సూర్యకళ,ఆయా సారమ్మ,ఆశాలు,గర్భిణీలు, బాలింతలు,తల్లులు,చిన్నారులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటా

ప్రజాపక్షం/హసన్ పర్తి : హసన్ పర్తి మండలం మడిపల్లి గ్రామానికి చెందిన ముంజ బాలరాజు గారు మృతి చెందగా వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి భౌతికదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.హసన్పర్తి మండలం సీతంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ మద్దునూరి చేరాలు మృతి చెందారు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సీతానగరంలోని ఆయన నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మద్దునూరి చేరాలు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం మాజీ సర్పంచ్గా ఆయన చేసిన సేవలను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్మరించుకున్నారు.చేరాలు మృతి గ్రామానికి, ప్రజలకు తీరని లోటని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రేణుకుంట్ల అశోక్, ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి, మాజీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల మహేందర్, కార్యదర్శి బండ చంటి రెడ్డి, అనంతసాగర్ సర్పంచ్ రామంచ వెన్నెల దయాకర్, మడిపల్లి మాజీ సర్పంచ్ చిర్ర విజయ్ గౌడ్, 65వ డివిజన్ అధ్యక్షులు నేదునూరి సునీల్, 66వ డివిజన్ అధ్యక్షులు గొర్రె కిరణ్, మాజీ డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, సీతంపేట సీనియర్ నాయకులు తోకల లక్ష్మిరెడ్డి నాయకులు ఐలన్న, వెంకటస్వామి, సురేందర్ రెడ్డి, జొన్న రవీందర్, వాసికుల శ్రీనివాస్, జన్ను అశోక్,రణధీర్,సదానందం,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మంటపం వద్ద ఘనంగా అన్నదాన కార్యక్రమం



ప్రజాపక్షం/బచ్చన్నపేట: వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా బచ్చన్నపేట చౌరస్తాలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద గురువారం ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బచ్చన్నపేట గ్రామ పంచాయితీ సర్పంచ్ అల్వాల నర్సింగరావు ముఖ్య అతిథిగా హాజరై స్థానిక ఎస్ఐ శ్రీకాంత్తో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు, స్థానికులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు గురై మృతిచెందిన పాడి గేదె




ప్రజాపక్షం/దేవరుప్పుల: మండల కేంద్రంలోని కొత్తకాలనీలో పాముకాటుకు గురై పాడిగేదె మృతిచెందింది. స్థానికుల వివరాల ప్రకారం తోటకూర సోమయ్యకు చెందిన గేదెను ఉదయం బావి వద్ద చూడగా అప్పటికే మృతిచెంది కనిపించింది. గేదె మృతితో కుటుంబానికి ఆర్థిక నష్టం వాటిల్లిందని రైతు ఆవేధనను వ్యక్తం చేశారు. అధికారులు ఘటనను పరిశీలించి నిబంధనల ప్రకారం పరిహారం అందించాలని బాధిత రైతు కోరారు.

## నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నాయకులు

ప్రజాపక్షం/దేవరుప్పుల: మండలంలోని పెద్దమడూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు గనుపాక శ్రీనివాస్ అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల నాయకులు, సుందర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏల సుందర్ ఆయన పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారికి కుటుంబానికి అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లేశం, రవి, హనుమంతు, సర్పంచ్ గిరి, ఉప సర్పంచ్ సంపత్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్లో ఘనంగా అన్నదాన వితరణ



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : హనుమకొండ హనుమాన్ నగర్ లోని సెకండ్ ఫేస్ కాలనీలో ఘనంగా అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమానికి స్థానిక ఐదవ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్థానిక వినాయకుని విగ్రహం వద్ద కాలనీ కమిటీ అధ్యక్షుడు చిర్ర రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్థానిక కాలనీ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు గద్దం మురళీ బాబు, శ్రీనివాస్, వీరాస్వామి గౌడ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.అంతకు ముందు వినాయక విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు.

## మండల రజక సంఘం కార్యవర్గం ఏర్పాటు



ప్రజాపక్షం/కొండపాక : కొండపాక మండల రజక సంఘం ఎన్నికలు రజక సంఘం రాష్ట్ర నాయకులు ర్యాగల్ల దుర్గయ్య ఆధ్వర్యంలో దుద్దెడ గార్డెన్ లో జరిగిన సమావేశంలో జరిగాయి. అధ్యక్షునిగా ఉల్లెంగల రాములు, ప్రధాన కార్యదర్శిగా గడ్డం భిక్షపతి, ఉపాధ్యక్షులుగా పెద్దోళ్ళ బాలయ్య ఉడుత సంజీవ్, కార్యదర్శులు గా సముద్రాల రాజు, ర్యాగల్ల మహేష్, ఎర్రోళ్ల కరుణాకర్, మండవ మహేష్, కోశాధికారి గా ఎల్లుపల్లి స్వామి, గౌరవ సలహాదారులు గా ఎర్ర నర్సింలు, బొల్లారం వెంకటయ్య, బస్వరాజు రవి ర్యాగల్ల లక్ష్మణ్ లచ్చపేట భాస్కర్ లతో కార్యవర్గం ఏర్పాటయింది.

## సిద్ధి వినాయక మండపంలో అన్నప్రసాదం



ప్రజాపక్షం/నర్సాపూర్ : పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీ మూడవ వార్డు పరిధిలోని సిద్ధి వినాయక మండపం (సాయిబాబా టెంపుల్)లో పిల్లి కళ్యాణిఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలకు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి



ప్రజాపక్షం / హత్నూర : వినాయకుని అనుగ్రహం తో ప్రజలు ఆయురారోగ్యాలు ఐష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సల్లంగా ఉండాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామంలో ఆదివారం గణేష్ చౌక్ యూత్ ఆద్వర్యంలో ఉన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానిక ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వినాయకుని అనుగ్రహం తో ప్రజలు ఆయురారోగ్యాలతో, ఐష్టైశ్వర్యాలతో, నిండు నూరేళ్లు సల్లంగా ఉండాలని కోరారు. అదే విధంగా వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు,పండి రైతులు సుభిక్షంగా ఉండాలని వినాయకుణ్ణి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణగౌడ్, బిఆర్ఎస్ నాయకులు పుల్లయ్య, గారిరాంరెడ్డి, యువ నాయకులు ,అందోల్ శరత్, చంద్ర వార్డు సభ్యులు అందోలు నగేష్, ప్రతాప్ పాముల బాస్కర్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు అంబటి అర్జున్ ,మాజీ ఎంపి వావిలాల నర్సింలు, యువ నాయకులు తమ్మలపల్లి కిషోర్, దౌల్తాబాద్ ఉప సర్పంచ్ పటేల్ శేఖర్ గౌడ్, తలారి బిక్షపతి సికింద్రాపూర్ ,మాజీ సర్పంచ్ శ్రీకాంత్ నాయకులు బుచ్చిరెడ్డి ,ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న తిరుపతి రెడ్డి



ప్రజాపక్షం/మెదక్ : గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శంకరంపేట మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి సాయంత్రం విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాలకు చేరుకున్న ఆయనకు గణేష్ మండలి సభ్యులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వినాయక మండపాలను సందర్శించి గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో గణేష్ మండలి సభ్యులు, గ్రామస్తులు తిరుపతి రెడ్డి ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామస్తులతో ఆత్మీయంగా ముచ్చటించిన ఆయన వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఐక్యమత్యంతో నిర్వహించుకోవాలని కోరారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.

# విషాదంలోనూ బాధిత కుటుంబాలకు భరోసా




ప్రజాపక్షం/పాపన్నపేట : పాపన్నపేట మండలంలోని తమ్మాయిపల్లి, మిన్పూర్ గ్రామాల్లో మృతి చెందిన వారి కుటుంబాలను మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం.పద్మాదేవేందర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. తమ్మాయిపల్లి గ్రామ సర్పంచ్ సక్కురు నాయక్ భార్య రుక్కిబాయి శనివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పద్మాదేవేందర్‌రెడ్డి తమ్మాయిపల్లికి చేరుకుని రుక్కిబాయి మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మిన్పూర్ గ్రామంలో మృతి చెందిన కర్రోళ్ల హన్మయ్య కుటుంబాన్ని పరామర్శించారు. హన్మయ్య మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. వీరి వెంట తమ్మాయిపల్లి గ్రామ ఉప సర్పంచ్ అనిల్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుభాష్‌రెడ్డి, నార్సింగ్, సర్పంచ్ మల్లేశం, అరికెలా మాజీ సర్పంచ్ చిట్యాల కవిత రవీందర్, మిన్పూర్ సర్పంచ్ అల్లారం యేసు, మాజీ సర్పంచ్ లింగారెడ్డి, మాజీ ఎంపీటీసీ కుబేరుడు, నాయకులు గోపాల్, కిరణ్, మాజీ సర్పంచ్ లు శ్రీనాథరావు, శ్రావంతి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ''నాయి బ్రాహ్మణుల కమ్యూనిటీ భవనంకు నిధులను అందించండి''



ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట : ధూల్మిట్ట నాయిబ్రాహ్మణ సంఘం కమ్యూనిటీ భవనంకు నిధులను అందించాలని కోరుతూ, ధూల్మిట్ట మండల నాయిబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు కొండూరి సతీష్‌కుమార్, ఉపాధ్యక్షుడు పందిళ్ల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు కొండూరి రాజ్‌కుమార్‌లు, ప్రధాన కార్యదర్శి సూరంపల్లి బాల్‌రాజు స్థానిక నాయకులతో కలసి జనగామ ఎంఎల్ఏ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. దీనిపై ఎంఎల్ఏ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్పందిస్తూ, నిధులు అందిస్తానని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా నాయిబ్రాహ్మణ సేవా సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి, ధూల్మిట్ట మండల గౌరవ అధ్యక్షులు కొండూరి సతీష్‌కుమార్, మాట్లాడుతూ... మానవ జీవితానికి నాగరికథ నేర్పిన వృతి, మనిషి పుట్టిన నుండి గిట్టే వరకు సేవా చేస్తూన్న కులవృత్తి, సాటి మనుషులను వెలుగుల్లో అందంగా తీర్చిదిదుతున్న వారి జీవితాల్లో చీకట్లు కమ్ముకుంటున్నాయని అన్నారు. రోజురోజుకు ఆర్థికంగా చితికిపోతూ... మైనారీటీలోకి పడిపోతున్న తమ నాయిబ్రాహ్మణ కులస్తులను ఆదుకోవడానికి, రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో అన్ని కులాలకు సముచిత స్థానం అందిస్తున్నారని, తమ నాయిబ్రాహ్మణ (మంగలి) కులస్తులు అభ్యనతికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని, కార్పోరేషన్ ఏర్పాటు చేసి తక్షణ సహాయం ప్రకటించి ప్రతి కుటుంబానికి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# కన్నుల పండువగా వినాయక నిమజ్జన శోభాయాత్ర



ప్రజాపక్షం /పటాన్‌చెరు : ఇస్నాపూర్ ,పటాన్‌చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సనా కాలనీ ఫేస్ 1లో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన శోభాయత్రాను అంగరంగా వైభవంగా నిర్వహించారు. గత 14 సంవత్సరాల నుండి నవరాత్రి ఉత్సాలను ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులు ఈ ఏడాది నిమజ్జన వేడుకలను మరింత ప్రత్యేకంగా నిర్వహించారు. వినాయక విగ్రహాన్ని ప్రత్యేక్షంగా అలంకరించిన వాహనంపై ప్రతిష్టించి భక్తుల భక్తిశ్రద్ధల నడుమ శోభయాత్రను ప్రారంభించారు. వినూత్న బ్యాండ్ మేళాలు ,డప్పు వాయిద్యాలు,యువత నృత్యాలు, శోభాయాత్రకు ప్రత్యేక ఆకర్షిణగా నిలిచాయి. బ్యాండ్ మేళాల హోరుతో భక్తుల జైజై నినాధాలతో సనా కాలనీ వీదులు మార్మోగాయి. చిన్నారులు ,మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ శోభాయత్రలో సందడి చేశారు. నిమజ్జనోత్సవానికి ముఖ్య అతిథులుగా పట్లోల నరేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు హాజరయ్యారు. వారికి యూత్ అసోసేయేషన్ టీం నిర్వాహకులు దుర్గా ప్రసాద్ రెడ్డి మిత్రబృందం ఘన స్వాగతం పలికారు. నిమజ్జనానికి ముందు నిర్వహించిన లడ్డూ వేలం పాట భక్తుల ఉత్సాహం నడుమ పోటాపోటీగా సాగింది. సనాకాలనీ 1ప్రెసిడెంట్ రామచంద్రారెడ్డి, రూ 45,501/లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. రెండవ లడ్డు సాయిబాబా రూ 39,161/ప్రసాదాన్ని దక్కించుకున్నారు. పీ.వీ విశ్వేశ్వర కండువా వేలంపేటలో రూ. 39,161/ దక్కించుకున్నారు.

## గణనాథుని సేవలో మాద్రి వృథ్వీరాజ్



ప్రజాపక్షం / సంగారెడ్డి : గణనాథుని సేవలో, అన్నదాన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాద్రి వృథ్వీరాజ్ పాల్గొన్నారు. పటాన్చెరు పట్టణంలోని వివిద కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఆదివారం సందర్శించి మాద్రి వృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన విఘ్నేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి గణణాథుని ఆశీస్సులు అందరికి ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు స్వయంగా అన్న ప్రసాదం వడ్డించారు. భక్తులతో ఆత్మీయంగా మమేకమై ఉత్సవాలు ,అన్న దాన కార్యక్రమాలను ప్రారంభించారు. శ్రీ గణనాథుని కృపతో పటాన్చెరు ప్రజలందరూ సుఖసంతోషాలతో ,ఆయురారోగ్యాలతో ,ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని విఘ్నేశ్వరుని కోరుకున్నారు. ప్రతి ఒక్కరిజీవితంలో విఘ్నాలు తొలగి విజయాలు చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు.

## వినాయక మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే చింతాప్రభాకర్



ప్రజాపక్షం / సంగారెడ్డి : వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని వివిధ వినాయక మండపాలను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ సందర్శించారు. ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినియకునికి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా సంగారెడ్డి పట్టణంలోని 7వ వార్డు కల్వకుంట రోడ్డులో ఛత్రపతి యూత్ ఆద్వర్యంలో నరేష్‌రావు నిర్వహించిన వినాయకమండపాన్ని ఎమ్మెల్యే చింతాప్రభాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండప నిర్వాహకులు ఎమ్మెల్యే చింత ప్రబాకర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం 9 వవార్డు గొల్ల గూడెంలోని ఛత్రపతి శివాజీ యూత్ ఆద్వర్యంలో లాడే బాలు నిర్వహిస్తున్న వినాయక మండపాన్ని ఎమ్మెల్యే సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు సండే మార్కెట్‌లో రుద్ర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సందర్శించారు.

## లైన్స్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక కార్యచరణ ప్రణాళిక



ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండల కేంద్రంలో స్థానిక వైశ్య భవన్ లో లైన్స్ క్లబ్ ఆఫ రామాయంపేట 37వ ఇన్స్టాలేషన్ కార్యక్రమం జీడి తిరుపతి అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెకండ్ వైస్ గవర్నర్ పద్మావతి ఇండక్షన్ ఆఫీసర్ మర్రి ప్రవీణ్ ఇన్స్టాలేషన్ ఆఫీసర్ డాక్టర్ చారి, రామ్ ఫణిందర్ జిల్లా రమేష్ ఇతర అతిధులు జిల్లా చైర్మన్లు వంగరి కైలాస్, లక్ష్మణ్ యాదవ్, దేమీ యాదగిరి హాజరు కావడం జరిగింది. సమావేశంలో భాగంగా 202627 సంవత్సరానికి గాను కొత్తగా ఎన్నికైన జీడి తిరుపతి తో పాటు కార్యదర్శి శివకుమార్, కోశాధికారి మధ్యల రమేష్ లను ఎన్నుకోవడం జరిగింది.

## విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వెంకటేశ్వరెడ్డి



ప్రజాపక్షం /కొండాపూర్ : మండల పరిధిలోని చెర్ల గోపులారం గ్రామంలో విఘ్నేశ్వరునికి గ్రామానికి చెందిన వెంకటేశ్వరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేకంటేశ్వరెడ్డి ఆద్వర్యంలో అన్నాదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరెడ్డి మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని గ్రామం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అన్ని దానాల్లో అన్నదానం శ్రేష్టమైనదని ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్బంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులంతా వినాయకుని దర్శించుకుని ఆయన ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రేమానందం, రాములు,బాలరాజ్‌గౌడ్, మహిపాల్ గ్రామస్థులు వినాయకుని భక్తులు యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మహిళ ఆచూకీ కోసం

ప్రజాపక్షం/వెల్దుర్తి : మెదక్ జిల్లా వెల్దుర్తి గ్రామానికి చెందిన కాదరి మల్లేష్ భార్య సునీత , వయస్సు 26 సంవత్సరాలు, 19 తేదీ ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో ఇంట్లో చెప్పకుండా వెళ్ళిపోయింది సాయంత్రం వరకు ఇంటికి రాలేదు భర్త వారి బంధువులు, పరిసర ప్రాంతాల్లో వెతికినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు. ఈ రోజు మహిళ అన్న కుమార్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్దుర్తి ఎస్ఐ కరుణాకర్ రెడ్డి తెలిపారు. గుర్తులు: ఎత్తు సుమారు 5.0 అడుగులు, చామన్ ఛాయ, ఇంటి నుంచి వెళ్లేటప్పుడు ఎరుపు రంగు చీర,ధరించి ఉంది. ఆయన తెలిపారు. ఆమె ఆచూకీ తెలిసిన వారు పోలీస్ స్టేషన్‌కు 8712657890 కి సమాచారం అందించాలని ఆయన కోరారు.